మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

### ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డుకు
## గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎంపిక

**గజ్వేల్ టౌన్, మే 22 (ప్రభాతవార్త):**

కాలుష్య నియంత్రణ మండలి తెలంగాణ బోర్డు వారు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య పేర్కొన్నారు. ఈ అవార్డుకు రాష్ట్రంలోని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు తుర్కయంజల్, నార్సింగి, కోరుట్ల, నారాయణపేట, శంకరపల్లి మున్సిపాలిటీలు ఎంపికైనట్లు పేర్కొన్నారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సనత్‌నగర్‌లోని టిజిపిసిబి ఆడిటోరియంలో నిర్వహించే కార్యక్రమంలో అవార్డును అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారు ఆహ్వానించినట్లు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య వివరించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలుశిక్ష

**-ఐదుగురికి రూ.6,500 జరిమానా**

**గజ్వేల్ టౌన్, మే 22 (ప్రభాతవార్త):**

మద్యం సేవించి వాహనాలు నడిపిన ఒకరికి మూడు రోజుల జైలుశిక్ష విధించగా మరో ఐదుగురికి రూ.6,500 జరిమానా విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్డు, ముట్రాజ్‌పల్లి, సంగాపూర్, ఔటర్ రింగ్‌రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాల తనిఖీ చేయగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకొని బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రావడంతో గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరుపర్చగా ఒకరికి మూడు రోజుల జైలుశిక్ష, ఐదుగురికి రూ.6,500 జరిమానా విధించడం జరిగిందన్నారు. వాహనదారులు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, ప్రమాదాలకు గురై విలువైన ప్రాణాలు కోల్పోవద్దని సూచించారు.

గొల్లగూడెం ఐకెపి సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్ రాహుల్‌రాజ్

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**టేక్మాల్, మే 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లగూడెం ఐకెపి సెంటర్‌ను గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. రైతులను కలిసి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. వర్షాలకు ధాన్యం తడిసిపోతుందని లారీలు రాక ఇబ్బందులకు గురవుతున్నామని కలెక్టర్ ముందు రైతులు వాపోయారు. సెంటరుకు కేటాయించిన రెండు లారీల్లో ఒక లారీని మాత్రమే ఇస్తున్నారని ఆన్‌లైన్‌లో మాత్రం రెండు లారీలను చూపిస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వర్షానికి ధాన్యం తడిసిపోతుందని అవేదన వ్యక్తం చేశారు. తొందరగా ధాన్యాన్ని తూకం వేసి లారీల్లో తరలించేలా చర్య తీసుకోవాలని తహసీల్దార్ తులసిరామ్‌కు కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. నాలుగు రోజుల్లోన కొనుగోలు కేంద్రాలు పూర్తిచేసి క్లోజ్ చేయలన్నారు. ఇందులో ఆర్ఐ శ్రీకాంత్. ఎపియం శకుంతల, ఐకెపి సెంటర్ నిర్వాహకులు ఆంజనేయులు. సీసీలు శ్రీనివాస్‌రెడ్డి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ పాలన అధికారుల పరీక్షను
## పకడ్బందీగా నిర్వహించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

గ్రామ పాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం గ్రామ పాలన అధికారుల పరీక్ష నిర్వహణ కమిటీ అధికారులతో సమావేశం నిర్వహంఇచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రామ పాలన అధికారుల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 142 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలన్నారు. సమయానికి అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకూలానే బస్సులు నడపాలన్నారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్ష నిర్వహించాలని ఆదేశించారు. అభ్యర్థులను ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకరాకూడదని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీఓ సదానందం, డిఆర్‌డిఎపిడి జయదేవ్ ఆర్యా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సునీత, కలెక్టరేట్ ఎవో అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

### ఎసిపికి కమాండేషన్ సర్టిఫికెట్ అందజేసిన డిజిపి

**గజ్వేల్, మే 22 (ప్రభాతవార్త):** అత్యాచారం, హత్య, పోక్సో కేసులో నేరస్తునికి ఉరిశిక్షపడిన కేసులో ఇన్వెస్టిగేషన్ చేసిన ఆఫీసర్ గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డిని అభినందించి కమాండేషన్ సర్టిఫికెట్‌ను రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ అందజేశారు. ఐదు సంవత్సరాల క్రితం ఆదిత్రి కన్‌స్ట్రక్షన్‌లో కూలీపని చేస్తున్న శంకర్ మనుమరాలు ఐదు సంవత్సరాల పాపను బీహార్ రాష్ట్రానికి చెందిన గఫర్‌అలీ(56) అత్యా చారం, హత్య చేయగా బిడిఎల్ బానూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి పటాన్‌చెరు డిఎస్పీ పురుషోత్తంరెడ్డి కేసు పరిశోధన ప్రారంభించి నేరస్తుడిని అరెస్ట్ చేసి కీలక ఆధారాలు సేకరించి ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ వేయడంతో సంగారెడ్డి సెషన్స్ కోర్టులో విచారణ కొనసాగింది. నేరస్తునిపై నేరం రుజువైనందున గఫర్‌కు మరణశిక్ష విధించడం జరిగింది. కేసును ఇన్వెస్టిగేషన్ చేసిన అప్పటి పటాన్‌చెరువు డిఎస్పీ ప్రస్తుతం గజ్వేల్ ఏసిపిగా పురుషోత్తంరెడ్డి పారదర్శకంగా నూతన సాంకేతికతను ఉపయోగించి కేసును ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తునికి మరణశిక్ష పడే విధంగా కేసు పరిశోధన చేసినందుకు తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ గురువారం డిజిపి ఆఫీస్‌లో ఏసిపి పురుషోత్తంరెడ్డిని అభినందించి కమాండేషన్ సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న సిద్దిపేట సిపి డాక్టర్ బి.అనురాధ గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

### అంధకారంలో కారముంగి

అంధకారంలో కారముంగి దృశ్యం

**నాగల్‌గిద్ద, మే 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కారముంగింకి మూడురోజుల నుంచి విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో గ్రామం అంధకారంలో మగ్గుతోంది. గ్రామానికి విద్యుత్ సరఫరా ఆగిపోయినా పట్టించుకునే వారు కరువవడంతో గ్రామస్థులు చీకట్లోనే మగ్గుతూ పడుతున్న ఇబ్బందులు చెప్పనలవిగా ఉన్నాయి. గ్రామానికి విద్యుత్ సరఫరా లేక పోవడంతో సెల్ ఫోన్లు మూగబోవడం, టివిలు పనిచేయకపోవడంతో బయటి ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకోలేక, రాత్రిళ్లు దోమలతో ఇబ్బందులు పడుతూ అవస్థలకు గురవుతున్నాయమని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామానికి విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించకుంటే ఆందోళనకు పూనుకవాల్సి వస్తుందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

### సిద్దిపేట ఎసిపిగా రవీందర్‌రెడ్డి

**సిద్దిపేట అర్బన్, మే 22, ప్రభాతవార్త :**

సిద్దిపేట అసిస్టెంట్ పోలీసు కమిషనర్(ఎసిపి)గా ఎం.రవీందర్‌రెడ్డి గురువారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎసిఎ గా పనిచేసిన మధు బదిలీపై హైదారాబాద్ డిజిపి కార్యాలయానికి వెళ్లగా ఆయన స్థానంలో హైదారాబాద్ ఇంటలిజెన్స్ విభాగంలో పని చేసిన రవీందర్‌రెడ్డి సిద్దిపేట ఎసిపిగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు శాంతి భద్రతలకు సహకరించాలని ఎసిపి రవీందర్‌రెడ్డి కోరారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు.

# సిఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జహీరాబాద్, మే 22, ప్రభాతవార్త:** ఈ నెల 23న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జహీరాబాద్ పర్యటనను పురస్కరించుకుని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా, జహీరాబాద్ ఎంపి సురేష్ కుమార్ శెట్కార్ పేర్కొన్నారు. గురువారం జహీరాబాద్‌లో సిఎం సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్‌తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి, ఎంపిలు మాట్లాడుతూ హెలిప్యాడ్‌ను, సిఎం ప్రారంభించే విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడి విగ్రహం, నిమ్జ్ రోడ్డు, కేంద్రీయ విద్యాలయం భవనం, సభ స్థలాన్ని పరిశీలించామన్నారు. హెలిప్యాడ్ పనులు, ప్రజా వేదిక సభ, వివిపి గ్యాలరీ, మీడియా గ్యాలరీ, వాహనాల పార్కింగ్, రూట్ల వారిగా ఏర్పాటు చేసిన పార్కింగ్, గ్రీనరీ, స్టేజి ఏర్పాట్లు, స్టేజీ అలంకరణ, పరిశుభ్రత, మిషన్ భగీరథ తాగునీరు, టాయిలెట్స్ తదితర పనులు పూర్తయినట్లు పేర్కొన్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు మంత్రి, ఎంపిలు సూచించారు.కార్యక్రమంలో సెట్పిన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, ఆర్‌డిఓలు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమీక్షించిన మంత్రి, ఎంపి

సిఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీలకు సూచనలు చేస్తున్న మంత్రి, ఎంపిల దృశ్యం

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## హనుమంతుని అనుగ్రహం అందరిపై ఉండాలి

**రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పాన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ రూరల్, మే 22, ప్రభాతవార్త :** లోక కళ్యాణం కోసం హనుమాన్ అనుగ్రహం, ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని హనుమాన్‌ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని వేడుక్కున్నట్లు చెప్పారు. రాష్ట్రం అంతా మంచి వర్షాలతో పాడి పంటలతో, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

### హుస్నాబాద్ టౌన్‌లో...

హుస్నాబాద్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని హనుమాన్ దేవాలయాలలో స్వామివారికి ప్రత్యేక పూజలతోపాటు అభిషేకాలు నిర్వహించారు. ఈ నేపద్యంలో పట్టణంలోని శివాజీ నగర్‌లో దాస ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి అభిషేకంతోపాటు హోమం, చందనాభిషేకం నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి,సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ వాల సుప్రజనవీన్‌రావు, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్ ఉన్నారు.

### జహీరాబాద్ గురించి మాట్లాడే అర్హత హరీష్‌రావు లేదు

**ఎంపి, ఎమ్మెల్యే, మాజీ మంత్రి**

మాట్లాడుతున్న ఎంపి, ఎమ్మెల్యే, మాజీ మంత్రి

**జహీరాబాద్, మే 22, ప్రభాతవార్త:** జహీరాబాద్ ప్రాంత కర్మాగారాల నుంచి సిఎస్ఆర్ నిధులను సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లాలకు తరించుకు పోయిన మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు జహీరాబాద్ గురించి మాట్లాడే అర్హత లేదని ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్ర శేఖర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఎంపి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్‌లతో కలిసి మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతానిని ద్రోహం చేసిన హరీష్‌రావు ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం ఏమిటని ప్రశ్నించారు. జహీరాబాద్ ప్రాంతం కేసిఆర్ ప్రభుత్వమే అభివృద్ధి చేసిందని హరీష్‌రావు పత్రికలకు ఎక్కడంపై వారు వివరణ ఇచ్చారు. జహీరాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. మాజీ మంత్రి గీతారెడ్డి, ఎంపిగా తను రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి, కేంద్రీయ విద్యాలయంలను మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. 10 సంవత్సరాల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తాము మంజూరు చేయించిన పనులను ఎందుకు పూర్తి చేయలేదో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు హడావిడి కుల సంఘాల భవనాలకు, సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కాగితాలపైనే మంజూరుచేసి నిధులు ఇవ్వకుండా చేతులు దులుపుకున్నది వాస్తవం కాదా అని నిలదీశారు. జహీరాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. సమావేశంలో సెట్పిన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి, మాజీ ఇండస్ట్రీయల్ చైర్మన్ మహ్మద్ తన్వీర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జి అంజయ్య, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావుపాటిల్, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, రామలింగారెడ్డి, మక్సూద్ ఆహ్మద్, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, నాయకులు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి, హుగ్గెల్లి రాములు, శ్రీకర్షన్‌రెడ్డి పాల్గొన్నారు.

## రెండు నెలల పసికందు అపహరణ

పసికందు ఫైల్‌ఫోటో

**దుబ్బాక, మే 22, ప్రభాతవార్త:** తల్లి ఒడిలో ఉన్న రెండు నెలల పసికందును మాస్కులు వేసుకొని వచ్చిన ఇద్దరు దుండగలు అపహరించిన సంఘటన దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన రామగల శ్రీమాన్ భార్య కవిత, రెండు నెలల కుమారుడితో అప్పనపల్లి గ్రామంలో గ్యార ఎల్లవ్వ అనే బంధువుల ఇంట్లో నివాసముంటు, డెకొరేషన్ వర్క్ చేస్తున్నాడు. ఈ నెల 17న పనికోసం శ్రీమాన్ రుద్రారంలో ఉన్న అక్క వద్దకు వెళ్లాడు ఈ క్రమంలో బుధవారం సాయంత్రం ఇంటి బయట రెండు నెలల కుమారుడిని ఎత్తుకొని ఉన్న కవిత వద్దకు ఇద్దరు మాస్క్ వేసుకొని వచ్చిన దుండగులు ఆమెతో మాటలు కలిపి, ఒడిలో ఉన్న పసికందును బలవంతంగా ఎత్తుకొని, ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. దీంతో తల్లి కవిత ఎంత అరచినా, అక్కడికి ఎవరూ రాలేదు. సమాచారం అందుకున్న బాలుడి తండ్రి శ్రీమాన్ అదే రాత్రి భార్యతో కలిసి దుబ్బాక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

మాట్లాడుతున్న సిద్దిపేట జిల్లా పిఎం జాన్ షాహిద్

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**గజ్వేల్, మే 22 (ప్రభాతవార్త):** రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఏ ఇబ్బందులు ఎదురైనా వెంటనే స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సిద్దిపేట జిల్లా పిఎం జాన్ షాహిద్, ఈఎంఈ హరిరామకృష్ణ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో 108, 102, 1962 ఎఫ్‌హెచ్ఎస్, నియోనేటల్ వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పైలెట్‌లు, ఈఎంటిలు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

**చిన్నశంకరంపేట, మే 22,ప్రభాతవార్త:** రెండు మూడు రోజులు కురిసిన ఆకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యం తడిసిపోయాయి. మండల పరిధి అంబాజీపేట, టీ మాందాపూర్, ఎస్ కొండాపూర్‌లోని కొనుగోలు కేంద్రాల్లోని తూకం చేసిన ధాన్యం బస్తాలు తడిసిపోయాయి. గురువారం తహసీల్దార్ మన్నన్ తడిసిన ధాన్యం బస్తాలను పరిశీలించారు. రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ మన్నన్

## డిసిఎంను ఢీ కొని యువకుడు మృతి

**చెగుంట, మే 22,ప్రభాతవార్త:** ఆగిఉన్న డీసీఎంను ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన చెగుంట మండలం వడియారం గ్రామంలో బుధవారం అర్ధ రాత్రి చోటు చేసుకుంది. చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ కథనం ప్రకారం.. చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామానికి చెందిన పిట్ల మహేష్(21) మాసాయిపేట మండల కేంద్రంలో స్నేహితుడు మధుతో కలిసి బైక్‌పై వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో వడియారం గ్రామ శివారులో ఆగిఉన్న డీసీఎంను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎలాంటి సూచికలు లేకుండా, నిర్లక్ష్యంగా రోడ్డుపై నిలిపి, ప్రమాదానికి కారణమైన డీసీఎం డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లితండ్రులు కోరారు. మృతుడి తల్లి కళమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలి

### కరీంనగర్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సాల్మన్

**హుస్నాబాద్ రూరల్, మే 22, ప్రభాతవార్త :** ఆర్టీసీ ఉద్యోగులు ముఖ్యంగా ప్రయాణికుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఆర్టీసీ కరీంనగర్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సాల్మన్ అన్నారు. గురువారం హుస్నాబాద్ బస్ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా టీమ్ 20 అనే కార్యక్రమం ద్వార ముఖ్యమైన విభాగం నుండి 20 మంది ఉద్యోగులను ఒక టీంగా ఏర్పాటు చేసి వారు డిపోలో ఉండే ఉద్యోగులందరినీ సమన్వయం చేసుకుంటూ డిపో అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. సిబ్బంది వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని, ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చాలన్నారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజరు భూపతిరెడ్డి, హుస్నాబాద్ డిపో మేనేజరు వెంకన్న, ట్రాఫిక్ సూపరింటెండెంట్ మురళితో పాటు సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సాల్మన్

# ఇష్టానుసారంగా మట్టితో నక్కవాగు పూడ్చివేత

### అధికారుల ఆదేశాలు బేఖాతార్ చెలరేగుతున్న రియల్టర్లు

**పటాన్‌చెరు, మే 22, ప్రభాతవార్త:**

పటాన్‌చెరుమండలంలో రియల్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా అక్రమ భూకబ్జాలకు పాల్పడుతూ సామాన్యుల నోట్లో మట్టికొడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని భూ కబ్జాలను ఆపుతామని చెరువులను కుంటలను కాలువలను కాపాడతామని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "హైడ్రా" సామాన్యులను బెంబేలెత్తిస్తూ రియల్టర్లకు వంతపాడుతుందా అన్నచందంగా మారింది. పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే ఎన్నో కాలువలను చెరువులను కుంటలను కబ్జాచేసి బహుళ అంతస్తులు నిర్మాణం చేసి సామాన్య ప్రజలకు అమ్ముకొని రియల్టర్లు కాలం గడుపుతున్నారు. భూ కబ్జాలను నియంత్రించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో ఉండడంతో రియల్టర్ల ఆటలు సాగుతున్నాయి ముందుగా కబ్జాలను ఆపకుండా నిర్మాణం జరిగి సామాన్యులు సొంత ఇంటి కలను నెరవేర్చుకోవడానికి కొనుగోలు చేసిన అనంతరం కూల్చివేతలకు పాల్పడుతున్నారు తప్ప ముందస్తు చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారు. కొన్ని రోజులుగా పటాన్‌చెరులో ఎన్నో కాలువలు చెరువులు, కబ్జాలకు గురయ్యాయని ఆరోపణలు వచ్చినప్పటికీ అధికారులు స్పందించట్లేదు. ఇంత జరుగుతున్న తరుణంలోనూ మండలపరిధిలోని రామేశ్వరంబండ ఇంద్రేశం, ముత్తంగి కట్టు కాలువలు పూడుసూత నిర్మాణాలు చేపడుతున్నారు. నక్కవాగు పూడ్చివేత రామచంద్రపురం నుండి సంగారెడ్డి మీదుగా మంజీరా నదిలో కలుస్తుంది. అతి పెద్ద ఈ నక్కవాగు, అలాంటిది ఇప్పుడు చిన్న కాలువగా మారుతుంది. ఇక్కడ భూముల రేట్లు ఆకాశానికి అందనంత దూరంలో ఉండడంతో వాగులు కట్టుకాలువలు చెరువులు కుంటలు రియల్టార్ల చేతుల్లో అన్యాక్రాంతమై పోతున్నాయి. ప్రతినిత్యం ఏదో ఒకచోట నక్కవాగు పర్యాయ ప్రాంతాన్ని యాదేచ్ఛగా మట్టితో పూడ్చి వాల్టా చట్టానికి తూట్లుపొడుస్తూ భూమిని చదువు చేస్తూ ప్లాట్లు చేస్తూ అమ్ముకుంటున్నారు రియల్టర్లు. నక్కవాగుపై స్థానికుల వివరాల ప్రకారం సుమారు 50 నుండి 150 మీటర్ల పొడువుతో ప్రవహించాల్సిన ఈ వాగు ఇప్పుడు చిన్న కాలువగా మారుతుంది.పటాన్‌చెరు మండలంలోని చిట్కుల్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 212లో నక్క వాగును ఏపీఆర్ డెవలపర్స్ యదేచ్ఛగా మట్టితో పూడ్చి భూమిని చదును చేస్తున్నారని, దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ నక్కవాగును కాపాడాలని స్థానికులు కోరుకుంటున్నారు. అధికారుల ఆదేశాలు బేకతార్ చిట్కుల్ సర్వే నెంబర్ 212లో నక్క వాగును యదేచ్ఛగా మట్టితో పూడుస్తూ అధికారుల ఆదేశాలను సైతం బెఖాతర్ చేస్తున్న ఏపీఆర్ డెవలపర్స్ పల్లుమార్లు నోటీసులు ఇచ్చామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

మట్టితో పుడుస్తున్న వాగు

**ఇరిగేషన్ అధికారులు వివరణ**

ఇరిగేషన్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ రామస్వామి మాట్లాడుతూ గతంలో నోటీసు ఇచ్చామని అదేవిధంగా చరవాణి ద్వారా హెచ్చరించామని మళ్లీ నోటీసులు ఇచ్చి తగుచర్యలు చెపడతామని ఆయన తెలిపారు.

### నర్సాపూర్ మండలంలో
## బీహార్ సర్పంచుల పర్యటన

**నర్సాపూర్ రూరల్, మే 22, ప్రభాతవార్త:** మండలంలోని గూడెం గడ్డ,నారాయణపూర్ గ్రామాలకి బీహార్ రాష్ట్రం గయ జిల్లా నుండి 100 మంది సర్పంచుల బృందం సందర్శించారు. ఈ పర్యటనకు రాష్ట్రంలోని మెదక్ జిల్లా ఎన్నుకున్నారు. మెదక్ జిల్లాలో నర్సాపూర్ మండలాన్ని ఎంపిక చేసుకొని రాష్ట్రం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ పరిపాలన అంశాలపై అధ్యయనం చేయడానికి వచ్చినట్లు తెలి పారు. ఈ సందర్భంగా సర్పంచుల బృందం గ్రామంలో సందర్శిస్తూ నర్సరీ, డంప్ యార్డ్, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, గ్రామంలో ఇంకుడు గుంత, స్టీల్ బ్యాంకు, తడి పొడి చెత్త వేరు చేసే విధానం, మద్యపాన నిషేధం మరియు ఇతర

## రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### న-అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**ముషీరాబాద్, మే 22, ప్రభాతవార్త:** నూతనంగా ప్రారంభిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదేశించారు. గురువారం నల్లకుంట డివిజన్ సంజయ్‌గాంధీ నగర్ లో 19 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన స్థానిక కార్పోరేటర్ అమృతతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేయించి, ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో రాధారెడ్డి ప్రత్యేక పూజలు

దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష డైరెక్టర్ పి.రాధారెడ్డి, డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి దంపతులు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:**

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం జిటిఎస్ టెంపుల్‌లో పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష డైరెక్టర్ పి రాధారెడ్డి, డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు రాధారెడ్డి, రవిశేఖర్ రెడ్డి దంపతులకు స్వాగతం పలికారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆంజనేయ స్వామికి ఇష్టమైన వడమాల,తమలపాకులు, స్వీట్స్,పండ్లను స్వామివారికి సమర్పించారు. కార్యసిద్ధికి ప్రతీక, సంకటమోచకుడు హనుమాన్ అనుగ్రహం ఉండాలని వేదపండితులు దంపతులను ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు.కార్యక్రమములో ఆలయ మాజీ చైర్మెన్ శ్రీరామ్‌మూర్తి , వేదపండితులు లక్ష్మణ స్వామి బృందం, జగదీశ్,నాగరాజు, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

### - బండ్లగూడ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర

తెలంగాణ ఉద్యమ నేత భాగ్యరెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్న బండ్లగూడ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర.

**నార్సింగి, మే 22 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ నేత, దళిత చైతన్యానికి వేగుచుక్క మధిరి భాగ్యరెడ్డి ఆశయ సాధనకు నేటి యువత నడుం బిగించాలని బండ్లగూడ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. గురువారం బండ్లగూడ కార్యాలయంలో భాగ్యారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శరత్‌చంద్ర మాట్లాడుతూ తెలంగాణ తొలితరం ఉద్యమంలో భాగ్యారెడ్డి యువతలో నింపిన స్ఫూర్తి అమోఘమన్నారు. తెలంగాణ బిడ్డలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, నీటి పారుదల, నిధుల విడుదల వంటి రంగాలలో జరుగుతున్న అన్యాయంను గ్రామ గ్రామాన తిరిగి వివరించి, ప్రజలను చైతన్యపరిచారన్నారు. ఆయన పిలుపుకు కళాశాలల్లో ఉన్న విద్యార్థులు ఉప్పెనలా ఉద్యమంలో దూకారని, ఆనాడు ఉద్యమం ఉవ్వెత్తున లేవడానికి భాగ్యారెడ్డి కృషి దాగుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఇ యాదయ్య, మేనేజర్ మంజులత, ఆర్ఓ శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైస్తవుల సమగ్రాభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తా

తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్(టియుసిపిఏ) ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్‌ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 22 ప్రభాతవార్త:** క్రైస్తవుల సమగ్రాభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్(టియుసిపిఏ) ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ అన్నారు. గురువారం ఆర్టిసిక్రాస్‌రోడ్స్‌లోని అసోసియేషన్ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ క్రైస్తవ ప్రముఖ నాయకులు వినోద్, కరుణాకర్, హితేష్‌లు కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. గోనెసాల్మన్‌రాజ్ అసోసియేషన్ మరింత బలోపేతం అవడానికి అవకాశాలున్నాయన్నారు. ఈ సందర్భంగా గోనె సాల్మన్‌రాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 2వేల మంది పాస్టర్లకు నెలకు రూ.10వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాస్టర్లందరు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని, వారిని ఆదుకోవాలని కోరారు. క్రిస్టియన్ మైనారిటీలను బిసి(సి)లో చేర్చాలని, క్రిస్టియన్ మైనారిటీ ప్రొటెస్టెంట్స్‌లకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్య ఇవ్వాలని, అదే విధంగా క్రిస్టియన్ స్మశానవాటికలకు అన్ని మండలాల్లో ఏర్పాటు చేసేలా భూములను కేటాయించాలని, రూ.5లకే యూనిట్ విద్యుత్తును సరఫరా చేయాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.



బండ్లగూడ గ్రామం మాజీ సర్పంచ్ బొర్ర వెంకటేష్ ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న మాజీ ఎంపిపి, మాజీ కార్పోరేటర్ అనిత ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నేత గోపాల్ ముదిరాజ్ తదితరుల దృశ్యం.

ఈస్ట్ మారేడ్‌పల్లి హన్‌మాన్ దేవాలయంలో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి

# వైభవంగా హనుమన్ జయంతి వేడుకలు

**ఈస్ట్ మారేడ్‌పల్లిలో**

**కంటోన్మెంట్,మే 22 ప్రభాతవార్త:** హన్‌మాన్ జయంతిని పురస్కరించుకొని ఈస్ట్ మారేడ్‌పల్లిలోని భక్త హన్‌మాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ ఉత్సవాలకు మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక బిజెపి మహంకాలి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ కొంతం దీపిక ప్రారంభించారు.

**నిజాంపేట్‌లో..**

**నిజాంపేట్, మే 22, ప్రభాతవార్త :** నిజాంపేట్ రోడ్ అంబేద్కర్ విగ్రహం నందు పోచమ్మ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బి నాగేష్, బి రవికుమార్, ఎన్ రవీందర్, బి సత్యం, బి రమేష్, బి శ్రీకాంత్, బి శివ, బీ రాకేష్, సిహెచ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**అల్వాల్‌లో**

**అల్వాల్, మే 22 ప్రభాతవార్త:** అల్వాల్‌లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.. హనుమాన్ ఆలయాలు భక్తులుతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు, అన్నదానాలు పలు ప్రదేశాలులో నిర్వహించారు. శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఉప ఆలయం మహావీర్ హనుమాన్ ఆలయంలో పూజలుతో పాటుగా తీర్థ ప్రసాదాలు అందించారు. వెస్ట్ వెంకటాపురంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం 108 కలశాలుతో అభిషేకం, హనుమాన్ చాలీసా పారాయణం, లక్ష తమలపాకులుతో ప్రత్యేక అర్చన, ధ్వజారోహణము అనంతరం అన్నదానం తదితర కార్యక్రమాలు జరిగాయి.

**వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో**

**చిక్కడపల్లి, మే 22 ప్రభాతవార్త:** వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమజ్జయంతి వేడుకలు గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్, ఈవో మాచర్ల ఆధ్వర్యంలో జరిగింది. ఆలయాన్ని మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్ యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అరవింద్ కుమార్ యాదవ్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ సీనియర్ నేత ఎ.వినయ్‌కుమార్ తదితరులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం పూర్ణాహుతి, అనంతరం హనుమత్ లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్రస్వామి వారికి అష్టోత్తర శత కలశాభిషేక మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సింధూరాభిషేకం, పంచామృతాభిషేకం, వడమాల పూజలు నిర్వహించారు. అనంతరం అర్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, 11సార్లు హనుమాన్ ఛాలీసా పారాయణాలు నిర్వహించారు. ఆలయం అర్చకులు బుగ్గాలక్షీపతిశర్మ, కందాళ వెంకటాద్రి, కె.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.కాగా మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్ స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించి పూజలు నిర్వహించారు.

**ఆర్టిసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి ఆలయంలో...**

జయంతి వేడుకలో భక్తులు



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవిందకుమార్ యాదవ్

కౌనల్య కాలనీలో వెంచేసి ఉన్న శ్రీ వెంకట శివ రామాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం అంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకం చేస్తున్న ఆలయ ధర్మకర్త 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

ఆర్టిసిక్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో ఉదయం నుంచి భక్తులు పెద్దసంఖ్యలో రావడం కనిపించింది. ఈసందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, సింధూరాభిషేకం, అర్చనాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీగణపతి స్వామివారికి శతకలశాభిషేకం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్ యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అరవిందకుమార్ యాదవ్, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్, ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ మారిశెట్టి నర్సింగరావు, ఈవో లక్ష్మారెడ్డి, ఆలయం ప్రధాన అర్చకులు కాశీనాథ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారుల క్రేజ్‌ని క్యాష్ చేసుకున్న మణికొండ ఆర్టీఏ అధికారులు

### - ఫ్యాన్సీ నెంబర్లతో రూ.46.లక్షలు ఆర్జించిన ఆర్టీఏ

**నార్సింగి, మే 22 ప్రభాతవార్త :** వాహనదారుల ఫ్యాన్సీ నెంబర్ల "క్రేజీని" మణికొండ ఆర్టీఏ అధికారులు "క్యాష్" చేసుకున్నారు. కేవలం ఫ్యాన్సీ నెంబర్ల వేలంతోనే గురువారం ఒక్కరోజు రూ.46.లక్షల ఆదాయాన్ని రాబట్టారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా డిటిసి సదానందం మాట్లాడుతూ ఫ్యాన్సీ నెంబర్ల ద్వారా ఆర్టీఏకు గణనీయమైన ఆదాయం వస్తుందని వివరించారు. ప్రతీనెలా ఫ్యాన్సీ నెంబర్ల వేలంను ఆన్‌లైన్ పద్ధతిలోనే నిర్వహిస్తున్నామని, వాహనదారుల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు కొత్తదైనా, రెన్యూవల్ అయినా, వాహనాల రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ ఇలా ఏ పని ఉన్నా నేరుగా ఆర్టీఏ కార్యాలయానికి వచ్చి ప్రభుత్వం సూచించిన ఫీజును మాత్రమే చెల్లించి చేయించుకోవాలని తెలిపారు. ఆర్టీఏ కార్యాలయం బయట దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. దళారుల ద్వారా వస్తే పనులు త్వరగా అవుతాయని అనుకోవడం అపోహమాత్రమేనని, నేరుగా ఆర్టీఏ కార్యాలయంకు వచ్చి మీ పని చేయించుకునే ప్రయత్నం చేయాలన్నారు. దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకే అన్ని సేవలను ఆన్‌లైన్ చేయడం జరిగిందని డిటిసి సదానందం వివరించారు. గురువారం వేలం పాటలో టిజి 07ఎఎ9999 నెంబర్‌ను రూ.15,01,999కు సోఫుష్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్‌పి, టిజి 07ఎబి0009 నెంబర్‌ను రూ.8,10,000లకు ఎపిటోమ్ ప్రాజెక్ట్స్ ఎల్ఎల్‌పి, టిజి07ఎబి0001 నెంబర్‌ను రూ.2,00,116కు ఆకుల సుప్రియ రాణి, టిజి 07ఎబి 0099 నెంబర్‌ను రూ.2,75,799కు లీడ్ స్పేస్, టిజి 07ఎబి 0006 నెంబర్‌ను రూ.1,65,530కు ఎర్రగుడ్ల ప్రణీత్, టిజి07ఎబి0111 నెంబర్‌ను రూ.1,55,555కు శిరీష్‌కుమార్ రెడ్డి దక్కించుకున్నారు. గురువారం జరిగిన వాహనాల ఫ్యాన్సీ నెంబర్ల వేలం పాటలో రూ.46. లక్షల ఆదాయం వచ్చిందని డిటిసి సదానందం వివరించారు.

# కార్యకర్తలే నా బలం : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**-పార్టీలో పని చేసే వారికే పదవులు**

**-అందరూ కలిసికట్టుగా కష్టపడాలి**

**-జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి**

**- గౌరవం దక్కడం లేదు : జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

**అత్తాపూర్ మే22,ప్రభాతవార్త :** నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కార్యకర్తలే నా బలంమని పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరిని కలుపుకొని పోవడంమే నా లక్ష్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.గురువారం మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గా కన్వెన్షన్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి,టిపిసిసి రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ ధారాసింగ్ ,రాష్ట్ర ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటిస్ కార్పొరేషన్ చైర్మన్ బోర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ,తదితర ముఖ్యనేతలు హాజరైయ్యారు.ఈ సందర్భంగా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ....నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరిని కలుపుకునిపోవాలని జిల్లా, మండల ,స్థాయిలో కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి పార్టీ పదవులను ఇవ్వాలని అన్నారు.రాబోయే రోజులో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.....కొత్త పాత అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకుపోవడమే నా ఏజెండా అని అన్నారు.ఏ పార్టీ నాయకుడైనా సరే తన వద్దకు వచ్చి ఏదైనా పని కావాలనే అడుగుతే పార్టీలకు అతీతంగా వారికి నా వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.సిఎం రేవంత్ రెడ్డితో ఉన్న సన్నిహితంతోనే నేను కాంగ్రెస్ పార్టీలో చేరాడం జరిగిందని ఆయన నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఎవరిని బాధపేటే ఉద్యేశం తనకు లేదని అందరిని కలుపుకోని పోయి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.చిన్న చిన్న పోరపాట్లు జరుగుతుంటాయని దాని మనస్సులో పెటుకోవద్దన్నారు.సిఎం రేవంత్ రెడ్డి భరోసాతో పార్టీలో చేరాడం జరిగిందని ఆయన ఏం చెప్పిన చేయడానికి సిద్ధమని అన్నారు.రాబోయే ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ పదవులో సముచిత సానం కల్పిస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్,సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున్న తరలివచ్చిన నాయకులు,కార్యకర్తలకు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

**సమావేశంలో ప్రోటోకాల్ రగడ :**

నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పలువురు నేతలు ప్రోటోకాల్ విషయంలో బహిరంగగానే వారికి జరుగుతున్న అన్యాయంపై ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటిస్ కార్పొరేషన్ చె జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ....ప్రభుత్వం కార్యక్రమాలను తమకు సమాచారం ఇవ్వకుండానే జరుపుతున్నారని ప్రోటోకాల్ హోదా ఉన్నప్పుటికి పట్టించుకోవడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పాత,కొత్త కార్యకర్తలు అనే తేడా లేకుండా అందరిని సమానంగా చూడాలని కొత్తగా పార్టీలో చేరిన వారికి గౌవరం ఇవ్వడం తమకు గౌరవం ఇవ్వకపోవడం సమజసం కాదని అన్నారు.అందరిని కలుపుకొని పార్టీ బలోపేతం కోసం పని చేయడమే ఎమ్మెల్యే బాధ్యత అన్ని అందరికి పార్టీలో గౌవరం ఇస్తూ పార్టీ కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాల పంపిణీలోను భాగస్వాములు చేయాలని గత 10 సంవత్సరాలుగా పార్టీ కోసం ఎన్నో అవమానాలు పడుతూ ఉన్నామని మీరు అందరిని సమానంగా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని ఎమ్మెల్యేను కోరారు.

## సైదారెడ్డి 12గంటల నిర్విరామగానంతో ప్రతిష్టాత్మక రికార్డులు

**నాంపల్లి, మే 22 ప్రభాతవార్త :** ఆణిముత్యాల్లాంటి 120 సుమధుర సినీగీతాలను 12గంటలపాటు నిర్విరామంగా ఆలపించి ఆహుతులను ఎంతగానో ఆకట్టుకొని తన్మయుల్ని చేసిన ప్రముఖ గాయకుడు డి.సైదారెడ్డి ప్రతిష్టాత్మక వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌తోపాటు వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డును కైవసం చేసుకున్నారు. ఎస్ఆర్ మ్యూజికల్స్ ఆధ్వర్యంలో సీజన్ 7 శీర్షికన నిర్వహించిన వైవిధ్యభరిత సంగీత విభావరిలో గాయకుడు సైదారెడ్డి ప్రఖ్యాత సంగీత దర్శకులు ఎ.ఆర్. రెహమాన్, ఇళయరాజా, దేవిశ్రీ ప్రసాద్ సంగీత దర్శకత్వంలో వెలువడిన 40 పాటలచొప్పున మొత్తం 120 పాటలతో గానమాధ్యుర్యాన్ని అందించి గొప్ప సంగీత ప్రతిభను చాటుకున్నారు. ఈ సంగీత విభావరిలో వర్తమాన గాయకులు రుద్రరెడ్డి, ఆనంద్, ఆడమ్స్, విజయేందర్‌రెడ్డి, మహేంద్ర, అర్జున్, దేవేందర్‌గౌడ్, గిరిధర్, కావ్యరెడ్డి, మధురవాణి, ప్రశాంతి, రాగరేఖ, రజని, రమ్యారెడ్డి, రాధారెడ్డిచ మీనాక్షి, నిర్మల తదితరులు సహకారం అందించి సంగీత విభావరిని మరింత రక్తికట్టించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ప్రిన్సిపాల్ పి.మధుకర్ స్వామి, రికార్డ్స్ కోఆర్డినేటర్లు బింగి నరేందర్‌గౌడ్, రవికుమార్, డా. టి.వి.అశోక్, ఫిల్మ్ సెన్సార్‌బోర్డు మాజీ సభ్యుడు వంశీరామరాజు తదితరులు పాల్గొని గాయకుడు సైదారెడ్డిని ఘనంగా సత్కరించి రికార్డ్స్ ప్రతిని, అవార్డును ప్రదానంచేసి ఇంత మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన ఎస్ఆర్ మ్యూజికల్ బందాన్నీ ఎంతగానో అభినందించి సైదారెడ్డి మున్ముందు తన మధురగానంతో ఆహుతులను మంత్రముగ్ధులను చేయాలని ఆకాంక్షించారు.

సైదారెడ్డిని సత్కరిస్తున్న మధుకర్‌స్వామి, నరేందర్‌గౌడ్, వంశీరామరాజు తదితర అతిథులు

## ఆడిట్‌పై మాల్దీవుల అధికారులకు శిక్షణ

**అత్తాపూర్ మే22,ప్రభాతవార్త :**

ఎన్ఐ ఆర్ డి పి ఆర్ రిపబ్లిక్ ఆఫ్ మాల్దీవులు రెగ్ నుండి వచ్చిన 30 మంది అధికారులకు అంతర్గత ఆడిట్ పై 16 రోజుల అంతర్జాతీయ శిక్షణను నిర్వహిస్తుంది నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయితీ రాజ్ (ఎన్ఐ ఆర్ డి పి ఆర్) 2025 మే 19న మాల్దీవులు రిపబ్లిక్ నుండి స్థానిక ప్రభుత్వ సంస్థ యొక్క వివిధ కౌన్సిల్స్ నుండి 30 మంది అధికారులతో కూడిన తొమ్మిదవ బ్యాచ్ కోసం రాజేంద్ర నగర్‌లో 16 రోజుల "అంతర్గత ఆడిట్ అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమం"ను ప్రారంభించింది. ఈ అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పాన్సర్ చేస్తుంది. ఈ కార్యక్రమం అంతర్గత ఆడిట్ పై ఇందులో ఖాతాలు మరియు ఆడిట్ రంగంలో అపార అనుభవం ఉన్న సీనియర్ రిసోర్స్ పర్సన్, భారత కంప్ట్రోలర్ జనరల్, ఆడిట్ అండ్ అకౌంట్స్ విభాగంలో పనిచేసిన సైద్ధాంతిక సెషన్లు రెండూ ఉంటాయి. నిజ సమయ అనుభవాలను హైదరాబాద్‌లోని జి హెచ్ ఎం సీఐ (ఖైరతాబాద్, శేరిలింగంపల్లి) జోనల్ కార్యాలయాలకు తీసుకెళ్లడం ద్వారా ప్రదర్శించబడుతుంది. ఈ 16 రోజుల పర్యటనలో వరంగల్‌కు ఒక అధ్యయన పర్యటన కూడా ఉంది, ఇక్కడ అధికారులు భారతదేశంలోని గ్రామీణ ప్రజల జీవనోపాధిని పెంపొందించడానికి అమలు చేయబడిన అన్ని పథకాల డిజిటలైజేషన్‌ను అర్థం చేసుకోవడానికి, భారత దేశంలోనిపి ఆర్ ఐ (జిల్లా పరిషత్, మండల పంచాయతీ, గ్రామ పంచాయతీ స్థాయిలలో) అంతర్గత ఆడిట్ విధానాన్ని వీక్షిస్తారు. అలాగే,పి ఆర్ ఐ లు,యూ ఎల్ బీ లలో వివిధ స్థాయిలలో పారదర్శకత మరియు జవాబుదారీతనం ఎలా నిర్వహించబడుతుందో ప్రదర్శించడానికి. సీ పి ఆర్ డి పి ఎస్ ఎస్ డి, ఎన్ఐ ఆర్ డి పి ఆర్ సమన్వయంతో ఈ శిక్షణ జూన్ 02, 2025న ముగుస్తుంది. అలాగే ఈ అధికారులు తెలంగాణలోని హైదరాబాద్ మరియు చుట్టుపక్కల ఉన్న గోల్కొండ, ట్యాంక్ బండ్, చార్మినార్, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి వివిధ సాంస్కృతిక మరియు వారసత్వ ప్రదేశాలను సందర్శిస్తారు.

అధికారులు భారతదేశంలోని గ్రామీణ ప్రజల జీవనోపాధిని పెంపొందించడానికి అమలు చేయబడిన అన్ని పథకాల డిజిటలైజేషన్‌ను అర్థం చేసుకోవడానికి, భారత దేశంలోనిపి ఆర్ ఐ (జిల్లా పరిషత్, మండల పంచాయతీ, గ్రామ పంచాయతీ స్థాయిలలో) అంతర్గత ఆడిట్ విధానాన్ని వీక్షిస్తారు. అలాగే,పి ఆర్ ఐ లు,యూ ఎల్ బీ లలో వివిధ స్థాయిలలో పారదర్శకత మరియు జవాబుదారీతనం ఎలా నిర్వహించబడుతుందో ప్రదర్శించడానికి. సీ పి ఆర్ డి పి ఎస్ ఎస్ డి, ఎన్ఐ ఆర్ డి పి ఆర్ సమన్వయంతో ఈ శిక్షణ జూన్ 02, 2025న ముగుస్తుంది. అలాగే ఈ అధికారులు తెలంగాణలోని హైదరాబాద్ మరియు చుట్టుపక్కల ఉన్న గోల్కొండ, ట్యాంక్ బండ్, చార్మినార్, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి వివిధ సాంస్కృతిక మరియు వారసత్వ ప్రదేశాలను సందర్శిస్తారు.

## వ్యాపార పోటీలుగా మారిన అందాల పోటీలు

**సైఫాబాద్, మే 22 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న అందాల పోటీలు వ్యాపార పోటీలుగా మారాయని పలువురు రచయితలు ఆరోపించారు. అందాల పోటీలు మంచిది కాదని, మహిళలను వ్యాపార వస్తువులుగా చూడరాదని, అడపదడుచులను అవమానపరిచ నట్లేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'అందాల పోటీలు-వ్యాపార సాంస్కృతి' అనే అంశంపై జరిగిన సామాజిక సదస్సులో తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి, సంఘం అధ్యక్షుడు రంగాచారి, ప్రముఖ కవియిత్రి విమల తదితరులు మాట్లాడారు. దేశంలో ఎక్కడలేని విధంగా అందాల పోటీలు తెలంగాణ రాష్ట్రంలోనే జరుగుతున్నాయని, పాలకుల భుజస్కంధాలపై అందాల పోటీలు నిర్వహిస్తున్నారని, రాష్ట్రంలో రైతులు, విద్య, వైద్యం తదితర ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటి గురించి పట్టించుకోకుండా పాలకులు అందాలపై పోటీ పడుతున్నారని విమర్శించారు.

సదస్సులో మాట్లాడుతున్న విమల

## సంఘసంస్కరణల ఉద్యమ నాయకుడు భాగ్యరెడ్డివర్మ

**రవీంద్రభారతి, మే 22 ప్రభాతవార్త :** తెలంగాణ గడ్డమీద పుట

మాట్లాడుతున్న బిఎన్ఆర్కెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రంన

## కార్మికులకు ప్రభుత్వం బాసటగా నిలవాలి

### బిఎన్ఆర్కెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రంన

**సిద్ధిపేట అర్బన్, మే 22, ప్రభాతవార్త :** కార్మికులకు ప్రభుత్వం బాసట గా నిలవాలని భవన నిర్మాణ రంగ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం కోరారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన మాట్లా డుతూ, రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి నిర్మాణ రంగ కార్మికునికి ప్రభుత్వపథకాలు వర్తింపచేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.5 వేల పెన్షన్, రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కాంగ్రెస్పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా నేటికి చెన్ బోర్డును నియమించకపోవడం సరికాదన్నారు. కార్మికుల సమస్యలపై పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించిన ఫలితం లేదన్నారు. ఈనెల 26న కార్మికుల సమస్యలపై సిఎం రేవంత్రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు. సమావేశంలో కార్మిక సంఘం నాయకులు తోట్ల పరశురాములు, గంగా పురం రాజు, పొన్నాల నర్సింలు జంగిడి శ్రీనివాస్, వర్కూలు రాజు, భైరి నందం, వేణు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : అత్తు

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

**సిద్ధిపేట అర్బన్, మే 22, ప్రభాతవార్త :** కాంగ్రెస్ సర్కారు రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకుసాగుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్ధిపేటలో గురువారం ఆయన మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు చేసిన నాలుగైదు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడంతోపాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ అందిస్తున్న ఘనత ప్రభుత్వానికి, సిఎం రేవంత్రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో రైతు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధరను అందించిందన్నారు. అకాల వర్షాలతో తడిసిపోయి మొల కెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధరను అందించి రైతులను ఆదుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు,రైతుల నుంచి వస్తున్న స్పందన చూసి జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు, విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.సమావేశంలో పార్టీ నాయకులు మధు, గయాజుద్దీన్, హర్షద్, నజ్జు, అనిల్ పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి : ఎస్ఐ

మాట్లాడుతున్న ఎస్ఐ విజయ్ భాస్కర్

**అక్కన్నపేట, మే 22, ప్రభాతవార్త :** మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలని ఎస్ఐ విజయ్భాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని గౌరవెల్లి గ్రామంలో ప్రజలు, మహిళలు, యువతి, యువకులకు మహిళా రక్షణ చట్టాలతోపాటు సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాలు, రుగ్మతల, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటికి చట్టపరంగా విధించే శిక్షల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఎలాంటి సంఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహాయం పొందవచ్చన్నారు. సహాయం కోసం 100, 8712667434, సైబర్ నేరానికి పాల్పడితే 1930లకు ఫిర్యాదు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణకు పెద్దపీట వేస్తుందన్నారు. ముఖ్యంగా మహి ళలు, బాలికలు అపరిచితులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో షీటీమ్ హెడ్కానిస్టేబుల్ సదయ్య, కానిస్టేబుల్స్ ప్రశాంతి, స్వప్న, కృష్ణ ఉన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### ఎస్ఐ విజయ్భాస్కర్, ఎవో సుల్తానా బేగమ్

ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ, ఏఓ

**అక్కన్నపేట, మే 22, ప్రభాతవార్త :** ఫర్టిలైజర్ దుకాణాలలో నకిలీ విత్త నాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ విజయ్భాస్కర్, మండల వ్యవసాయ శాఖ అధికారి తస్లీనా సుల్తానా బేగమ్ అన్నారు. గురు వారం మండల కేంద్రంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధరెడ్డి ఆదే శాలమేరకు పోలీస్, వ్యవసాయ శాఖ సంయుక్తంగా దుఖానాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిష్టర్లు, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్కులతోపాటు దుఖానాలలో ఉన్న విత్తనాలను పరిశీలించారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని విత్తనాలు తీసుకునే ప్రతీ రైతు కచ్చితంగా బిల్ తీసుకోవాలన్నారు. మండల పరిధిలో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించినా.. విక్రయించినట్లు తెలిసినా 100, 8712667100 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### నర్సాపూర్ మే 22 ప్రభాతవార్త :

నర్సాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమం నర్సాపూర్ మండల పరిధిలోని మాదాపూర్ రెడ్డిపల్లి గొల్లపల్లి తదితర గ్రామాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతుల వద్దకే వెళ్లి వ్యవసాయ సాగు సూచనలు పంటల సస్యరక్షణ చర్యలపై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పంటల్లో ఎరువుల యాజమాన్యం, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసా యన ఎరువులు వాడకంవల్ల వచ్చే నష్టాల గురించి తెలియజేయడం, పంటల మార్పి వంటి తదితర విషయాలను రైతులకు క్లుప్తంగా వివరిం చారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ సందేహా లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ సుశీల, డాక్టర్ రవీందర్ నాయక్, డాక్టర్ అమీర్పాషా, డాక్టర్ ఆఫిఫా జహాన్, వ్యవసాయ విస్తరణ అధికారులు రవి వర్మ, లక్ష్మి, ఆత్మ ఏటీఎం హరీష్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రైతు గుర్తింపు కార్డుకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

టేక్మాల్ మండలంలో కొనసాగుతున్న గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్

**టేక్మాల్, మే 22 ప్రభాతవార్త:** దేశ పౌరులకు ఆధార్కార్డు ఎంత ముఖ్యమో, రైతుకు గుర్తింపుకార్డ్ అంతే అవసరం. అందుకు సంబంధిత అధికారులు రిజిస్ట్రేషన్ పనుల్లో మునిగారు. కేంద్రం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టింది. పంటల సాగు సమయంలో కేంద్రం అందించే ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే, ఏడాదికి రూ. ఆరు వేలు నగదు పంట సాగు ఆర్థిక సహాయం చెందాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరి చేయడంతో రైతులు, అధికారుల వద్ద తమ వివరాలను నమోదు చేయించుకుంటున్నారు. గుర్తింపు కార్డు కలిగి వున్న రైతు, పంట సాగుకు కావాల్సిన ఎరువులు, క్రిమి సంహారక మందులు, ప్రభుత్వం అందించే సబ్సిడీ, పంట దిగుబడులను అమ్మకాలు, రుణాలు, తదితర సేవలకు గుర్తింపు కార్డు ఉంటేనే లబ్ధిచేకూరుతాయనే ప్రభుత్వం ఆదే శాలతో రైతులు మక్కువ చూపుతున్నారు. రైతు వేదికలో వ్యవసాయాధికారులు, రైతు గుర్తింపు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. టేక్మాల్ మండల వ్యాప్తంగా 21932 ఎకరాల పట్టా భూములున్నాయి. భూ పట్టాదారులు అర్హులేనన్నారు.మండలంలో ఈ నెల 15 నుండి ఫార్మర్ ఐడి కార్డు రిజిస్ట్రేషన్ అవు తున్నాయి. రిజిస్ట్రేషన్ కోసం వెళ్లే రైతులు సాగు చేస్తున్న రైతుట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డు అనుసంధానం చేసిన ఫోన్ నంబర్ వెంట తీసుకుని రిజిస్ట్రేషన్ సెంటర్లో వున్న అధికా రులను సంప్రదించాలి.

గ్రామాల్లో విస్తృతంగా ప్రచా రం చేపట్టాలి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుర్తింపు కార్డు కార్యక్రమంపై గ్రామాల్లో రైతులకు సమాచారం లేదని, అందుకు విస్తృత ప్రచారం చేపట్టాలని పలువురు అధికారులకు సూచిస్తున్నారు. గుర్తింపు కార్డు, ప్రత్యేక ఐడి నంబర్ కలిగి వున్న రైతు లకే ప్రభుత్వ పథకాలు లబ్ధిపొందే అవకాశాలుంటా యని అధికారులు చెపుతున్న నేపథ్యంలో భూ పట్టాదారులు నష్టపోకుండా విస్తృత ప్రచారంతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచిస్తున్నారు.

### గుర్తింపు కార్డుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### మండల వ్యవసాయాధికారి రాంప్రసాద్

ప్రభుత్వం అందించిన భూ పట్టాపుస్తకం కలిగి వున్న రైతులు, పోడు భూములకు పట్టా పుస్తకాలు వున్న రైతులు ఫార్మర్ ఐడికార్డు కోసం రైతులు రిజి స్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాధికారి రాం ప్రసాద్ అన్నారు. రైతులు అందుబాటులోవున్న కేం ద్రానికి వెళ్లి నమోదు చేసుకోవాలి.నమోదు ప్రక్రియ కొనసాగుతుంది.మండలంలోని పట్టా పుస్తకం కలిగి వున్న ప్రతి రైతు తప్పకుండా వివరాలు నమోదు చేసుకుని ప్రత్యేక రైతు ఐడిని పొందాలన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

## పేదలకు సిఎంఆర్ఎఫ్ ఎంతో మేలు : ఎమ్మెల్యే

**నర్సాపూర్ మే 22 ప్రభాతవార్త :** సిఎంఆర్ఎఫ్ నిధులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రతి పేదవారికి ఎంతో మేలు కలుగజేస్తుందని ఎమ్మెల్యే సునీతా రెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలువురి లబ్ధిదారులకు మూడు లక్షల 17 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. నర్సాపూర్ మండలం కాజీపేట గ్రామానికి చెందిన మస్కూరి నాగమణికి 24000, కొల్చారం మండలం అంసాంపల్లికి చెందిన లంబాడి శోభకు పదివేల చెక్కు, హవ్ గోత్ పూజకు 12000, మాలావత్సు రోయికకు 13,000, ఎనగండ్ల గ్రామానికి చెందిన లావణ్య కు 60000, బాలకృష్ణ గౌడ్ కు 52,000, చిలిపి చెడ్ మండలానికి చెందిన గంగారం గ్రామస్తులు ముగ్గురికి డి బాలరాజుకు 16, 500, ఎనకపల్లి శకుంతల కు 60000, కుంటనోళ్ల మోనికకు 39,000, ఈ లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సునీతా రెడ్డి చేతుల మొదల అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా రెడ్డి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నిధులు ఆర్థికంగా లేని పేదలు పలు వ్యాధుల కోసం చికిత్స నిమిత్తం ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ మేరకు లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సత్యం గౌడ్, సంతోష్ రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు శేఖర్, నాయకులు రింగుల ప్రసాద్,వీరేశం,ఉప్పల అశోక్, సమీర్, సాకేత్, నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్క్లబ్ అధ్యక్షుడిగా బావుగి సాయి సంగమేశ్వర్

**నారాయణఖేడ్, మే 22 ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ 2025-26 సంవత్సరానికిగాను నూతన అధ్యక్షుడిగా బావుగి సాయి సంగ మేశ్వర్, జోన్ చైర్మన్గా బి.రాజ్కుమార్, కార్యదర్శిగా బల్లెపు మల్లేష్, కోశా ధికారిగా పోతన్నోల నరసింహారెడ్డి ఎన్నికయ్యారు. వీరి పదవి కాలం జూలై 1 నుండి ప్రారంభం కానుంది. కాగా స్థానిక శాసనసభ్యులు, లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు సీనియర్ లైన్స్ క్లబ్ బాధ్యులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్టిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకుల వినతి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22, ప్రభాతవార్త:** రంగారెడ్డి రీజియన్ ఆర్ఎం శ్రీలతను గురువారం ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘంట నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. రిటైర్డ్ ఉద్యోగులు, వారి స్పౌస్ యొక్క హెల్త్ కార్డు వివరాలు నమోదు కొరకు తాండూర్,పరిగి, వికారాబాద్ టీజీఎస్ ఆర్టీసీ డిస్పెన్సరీలోఫోటోలుపెట్టాని వినతిపత్రంలో పేర్కొన్నారు. వివరాలు సేకరణకు నమోదు కేంద్రం ఏర్పాటుకు, రిటైర్డు ఎంప్లాయీస్ యొక్క లీవ్స్ డబ్బులు ఇప్పించవలసిందిగా వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వికారాబాద్ డిస్ట్రిక్ రీజనల్ సెక్రటరీ అబ్దుల్జబ్బార్, స్టేట్ సెక్రటరీ సిద్ధిఖీ, ఉపాధ్యక్షులు ఎం.కె.రెడ్డీ, వీరన్న, సంజయ్కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**షాద్నగర్, ప్రభాతవార్త, మే22 :** షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం ఆధ్వర్యంలో పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.నందిగామమండలం చంద్రాయన్గూడ గ్రామానికి చెందిన శ్యామల సిద్ధప్పకుటుంబ సభ్యులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికికృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పట్టణానికి చెందిన జీనికుంటప్రభుగౌడ్ నాలుగుసీలింగ్ ఫ్యాన్లను ఆలయానికి విరాళంగా అందజేశారు. జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్, శంకర్ గౌడ్, మంచిరేవుల అశోక్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, పీర్లపల్లి కృష్ణయ్య,లక్ష్మీకాంత్ రెడ్డి,కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, ప్రవీణ్గౌడ్, పద్మవెంకటేష్, గోరియానాయక్, సత్తయ్యగౌడ్, శ్రీనివాస్, రమేష్,సుధాకర్రెడ్డి, హనుమంత్రెడ్డి, రవీందర్,మాజీ వార్డు సభ్యుడు సింగపాగ లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్తో యువకుడు, రెండు బర్రెలు మృతి

**శంషాబాద్. మే22. ప్రభాతవార్త :** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని తొండుపల్లిలో విద్యుత్ షాక్ తలిగి ఓయువకుడితో పాటు రెండు పశువులుమృతిచెందాయి. తొండపల్లిగ్రామానికి చెందిన పల్లగొల్లశేఖర్ యాదవ్ అనే యువ కుడు తన కుటుంబ సభ్యులతో కలిసి కొన్ని బర్రెలను తెచ్చుకొని పాలనువిక్రయిస్తూ జీవిస్తు న్నాడు. గురువారం ఉదయం వ్యవసాయ పొలం వద్ద వేసిన ఫెన్సింగ్కు ఆనుకొని ఉన్న విద్యుత్ వైర్లు తగిలి ఓ బర్రె మరణించింది. మరో బర్రె కూడా దాని వైపు వస్తుండడంతో గమనించిన శేఖర్ దానిని అడ్డుకోవడానికి ప్రయత్నించి విద్యుత్ తీగలు అంటుకొని ఉన్న ఫెన్సింగ్ వైర్ కలిగి అక్కడికక్కడ మృతి చెందాడు. ఈ విషయం తెలిసి చుట్టుపక్కల ప్రజలు వచ్చి గమనించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 33 సంవత్సరాల వయసు గల శేఖర్ యాదవ్ ఇటీవలనె వివాహం చేసుకున్నాడు. దీనితో శేఖర్ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందిఆయనతల్లిదండ్రులుబాలమణి శంకరయ్య బోరున విలపిస్తున్నారు.శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గర్భిణీలకు మెడికల్ కిట్లు పంపిణీ

**తలకొండపల్లి మే22,ప్రభాతవార్త:** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీస్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం, తలకొండపల్లి మండలంలోని వీరన్నపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బిఆర్ఎస్ పార్టీరాష్ట్ర నాయకులు తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ఉప్పలవెంకటేష్ వీరన్నపల్లిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు ఇవ్వడం జరిగింది

## చాకరిమెట్ల అంజన్నకు ప్రత్యేక పూజలు

**శివ్వంపేట, మే 22 (ప్రభాతవార్త) :** మండలంలోని చిన్న గొట్టిముక్కల గ్రామ శివారులో గల ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన చాకరిమెట్ల ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ మాట్లాడుతూ హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆంజనేయ స్వామి వారికి ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించామని ఆంజనేయస్వామి సంపూర్ణ అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఉండాలని పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు దేవదత్త శర్మ, ప్రభు రాజేష్ శర్మ, శ్రీ హర్ష, ఆలయ సిబ్బంది రామకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**ఘట్కేసర్ రూరల్, మే 22,ప్రభాతవార్త:**పోచారంమున్సిపల్ కార్యాలయంలో సంఘ సంస్కర్త అయిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మున్సిపల్ మేనేజర్ నిర్మల ఆధ్వర్యంలో పలువురు మున్సిపల్ సిబ్బంది భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ హైదరాబాదు సంస్థానంలో 26 మందితో దళిత బాలికల పాఠశాలను స్థాపించివారి అభ్యున్నతికిగట్టి పునాదులు వేసిన నాయకుడని అన్నారు.జగన్మిత్రమండలి,మన్యసంఘం,సంఘసంస్కార నాటక మండలి, అహింసాసమాజంనుస్థాపించిహైదరాబాద్ప్రాంతంలో సంఘ సంస్కరణల కై కృషిచేసిన మహానీయుడని అన్నారు. మున్సిపల్ మేనేజర్లు అశోక్, నిర్మల, ఆర్ఐ. సాయిరాజ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎసిపి లక్ష్మీనారాయణ

### ఎసిపికి వీడ్కోలు పలికిన కాంగ్రెస్ నాయకులు

**షాద్నగర్, ప్రభాతవార్త, మే 22:** నూతన ఎసిపి లక్ష్మీనారాయణ గురువారం ఏసీపీగా బాధ్యతలు చేపట్టారు. రెండు సంవత్సరాలు ఇక్కడ సేవలు అందించిబదిలీ అయిన ఏసీపీ రంగస్వామి ఆయనకు చార్జి అప్పగిం చారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులను స్థానిక కాంగ్రెస్ నాయకులు సన్మా నించారు. ఎసిపి రంగస్వామికి శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు .వారిని కలిసినవారిలోపిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కేకేకృష్ణ,తూంపల్లిరాంచంద్రయ్య,కొందుర్గుఎస్సీ సెల్ అధ్యక్షుడు బొరిగె నరేందర్, అడ్వకేట్ బసప్పలు ఉన్నారు.

## భక్తుల కోసం ఉచిత ఆటో సౌకర్యం

### ఆలయ కమిటీ కి ధన్యవాదాలు తెలిపిన భక్తులు

**శంషాబాద్. మే 22. ప్రభాతవార్త :** శంషాబాద్ పట్టణంలోని ప్రముఖ దేవాలయమైన శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ వారు ఉచిత ఆటో సదుపాయాన్ని కల్పించారు . ఆలయ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షురాలు ధరణి మాత. ధర్మకర్త శివ సాయి దత్తు ఆధ్వర్యంలో ప్రతి గురువారం శంషాబాద్ బస్టాండ్ నుండి ఆలయం వరకు వచ్చే భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నారు. ప్రధానంగా గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయానికి వచ్చే వృద్ధులు చిన్నారులు వికలాంగులకు ఈ ఉచిత రవాణా సౌకర్యం వలన ఎంతో మేలు జరుగుతున్నదని భక్తులు తెలిపారు. భక్తులకు రవాణా సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత ఆటోలను ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గురువారం వచ్చే వేలాది మంది భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. షిరిడి సాయిబాబా ఆశీస్సులతో దేవాలయం ప్రజాదారణ పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కాగడ హారతి కార్యక్రమానికి వేల సంఖ్యలో వచ్చిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## నిందితుని ఆచూకీ కోసం గాలింపు

**దౌల్తాబాద్,మే 22,ప్రభాతవార్త:**

పరారీలో ఉన్న నిందితుని ఆచూకీ కోసం గాలింపు చేస్తున్నట్లు దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలంలోని గోకఫస్లావాద్ గ్రామానికి చెందిన తోకని ఏసు (37) అనే వ్యక్తి దౌల్తాబాద్ పోలీస్స్టేషన్లో క్రైమ్నంబర్ 47/2017,సీసీ నం.261/2017 గల కేసులో నేరస్థుడని,అతనిపై ఈ కేసు నమోదు అయినప్పటి నుండి పరారీలో ఉన్నాడని అన్నారు.గత 3,4 సంవత్సరాల నుండి గ్రామంలో నివసించడం లేదని,గ్రామానికి సైతం రావడం లేదని,గత కొన్ని రోజులుగా ఆ వ్యక్తి కొరకు పోలీసులు గాలింపు చేస్తున్ననేరస్తుని ఆచూకి లభ్యం కాలేదని అన్నారు.ఇందుకుగాను కొడంగల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఆదేశాలతో గోకఫస్లవాద్ గ్రామపంచాయితీలో ప్రకటన విడుదల చేయడం జరిగిందని,ఇట్టి వ్యక్తికి సంబంధించిన ఆచూకి ఎవరికైనా తెలిసిన ఎడల కోర్టులో గాని, దౌల్తాబాద్ పోలీస్స్టేషన్లోగాని తెలియపరచగలరని ఎస్సై రవిగౌడ్ తెలిపారు.

## కొనుగోలు కేంద్రం తనిఖీ

**కొడంగల్,మే 22ప్రభాతవార్త:**

కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి ఎన్.మోహన్రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధానానికిప్రభుత్వ గిట్టుబాటు ధరతో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులుసద్వినియోగం చేసుకోవాలన్నారు. కాగా ధానాన్ని ఆరబెట్టితాలే లేనిమంచిధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని రైతులకు సూచించారు. కొడంగల్ వ్యవసాయ సంచాలకులు కె.శంకర్ రాథోడ్, మండల వ్యవసాయ అధికారి జి.తులసి,సెంటర్ ఇంచార్జ్లు,రైతులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం

**జిల్లెడుచౌదరిగూడ,మే, 22,ప్రభాతవార్త:** బిసిలందరు ఐఖ్యంగా ఉంటేనే అభివృద్ధిసాధ్యమవుతుందనిబిసిసేనమహిళఅధ్యక్షురాలుప్యాట జయశ్రీకాంత్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుంజల్ పహాడ్ గ్రామంలో బిసి సేన మహిళ గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఏర్పాటు చేసిన సమావేంలో ఆమె మాట్లాడుతూ బీసిల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకాన్ని అర్హులందరికి అందేవిదంగా కమిటీ సభ్యులు కృషి చేయాలని అన్నారు. నూత నంగ ఏర్పాటు చేస్తున్న కమిటీల వల్లన ప్రజలకు మెలు జరగాలని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా బీస చిట్టెమ్మ, ఉపాధ్యక్షురాలు కల్లేపల్లి అలివేలు, ప్రధాన కార్యదర్శి వడ్ల సునీత,కార్యదర్శి వడ్డే లావణ్య, కోశాధికారి కురువ సంధ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసి సేన జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## 28న విశ్వకర్మ సంఘం సమావేశం

**సిద్ధిపేట అర్బన్, మే 22, ప్రభాతవార్త :** అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు రాచమల్ల పుణ్యమాచార్యుల కృషి ఫలితంగానే విశ్వకర్మ వృత్తుల వారికి విద్యుత్ క్రాస్ సబ్సీడితో లభిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాలచారి, జిల్లా అధ్యక్షులు బాసంపల్లి నరసింహచారిలు అన్నారు. గతంలో 5 హెచ్పి విద్యుత్ మాత్రమే ఈ పథకం కింద ఉండేదని దీనిని 25 హెచ్పిలకు పెంచడంతో పాటు యూనిట్ 4 రూపాయాలకే అందిస్తున్నందుకు అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ ఆధ్వర్యంలో అభినందన సభ కార్

మాట్లాడుతున్న ఎంపిడిఓ హైమద్ హుస్సేన్

## ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

**-ఎంపిడిఓ హైమద్ హుస్సేన్**

మనూర్, మే 22, ప్రభాతవార్త: ప్రభుత్వం పథకాలు అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని ఎంపిడిఓ హైమద్ హుస్సేన్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన మనూర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో ప్రత్యేకంగా సమావేశం అయి పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువశక్తి సంక్షేమ పథకాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో ఉపాధి ఏపిఓ సాహిద్, ఎక్బాల్, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## సిర్గాపూర్‌లో ఘనంగా తిరంగా యాత్ర




సిర్గాపూర్‌లో తిరంగ యాత్ర నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**సిర్గాపూర్, మే 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తిరంగ యాత్ర నిర్వహించారు. గ్రామంలోని ఆయా వీధులగుండా యాత్ర నిర్వహిస్తూ ఆపరేషన్ సింధూర్ గురించి వివరించారు. వీరమరణం పొందిన వీరజవాన్లకు నివాళులర్పించారు.కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శంకర్‌రావు పాటిల్, ఓబిసి మోర్చా రాష్ట్ర ఇసి సభ్యులు అరుణ్‌రాజ్ శేరికార్, మనూర్ మండల బిజెపి మాజీ అధ్యక్షులు కరణం ఈశ్వరప్ప, నాయకులు రాజు పాటిల్, అరుణ్‌రాజ్, డాక్టర్ శివాజీ రావు, గోపాల్‌రెడ్డి, రాజగిరి శ్రీనివాస్, శంకర్ రావు, రాము ముదిరాజ్, సునీల్ పాటిల్, శ్రీనివాస్‌పాటిల్, జ్ఞానేశ్వర్ రావు, యువమోర్చా అధ్యక్షులు యాదగిరి ముదిరాజ్, బిసి మోర్చా నాయకులు సూర్యాకాంత్ పాటిల్, శివాజీ రాథోడ్, శ్రీకాంత్ సాగర్, సుభాష్ సాగర్, పండరి, విఠల్ సాగల్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2 లక్షలలోపు రుణమాఫీ ఇంకెప్పుడు ?

**తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దొడ్ల వెంకట్**

**నడాశివపేట, మే 22, ప్రభాతవార్త:** రూ.2 లక్షలలోపు పంట రుణాలను ఇంకెప్పుడు మాఫీ చేస్తారో ప్రకటించాలని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దొడ్ల వెంకట్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల లోపుపంట రుణాలను మాఫీ చేస్తామని రేవంత్‌రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా పంట రుణాలను మాఫీ చేసే మాటే మరిచిపోయారని విమర్శించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రైతులు బుద్దిచెప్పడం తథ్యమన్నారు. రైతులకు వెంటనే పంట రుణాలను మాపీ చేయకపోతే రైతులతో కలిసి శాసన సభ వరకు పాదయాత్ర నిర్వహిస్తామని హెచ్చరించారు.

## జోరుగా సాగుతున్న జొన్నల కొనుగోలు

**సిర్గాపూర్, మే 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొక్కస్‌గావ్‌లో సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రంలో జొన్నల కొనుగోలు జోరందుకుందని సొసైటీ సీఈఓ సతీష్ తెలిపారు. కేంద్రంలో జొన్నల కాంటా, లోడింగ్ ప్రక్రియను చేపట్టారు. సొసైటీ ద్వార రైతులకు 2వేల టోకెన్‌లను ఇచ్చామన్నారు. రైతుల నుంచి ఇప్పటి వరకు 40వేల క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేశామని, 24వేల క్వింటాళ్ల జొన్నలను మార్కెట్ గోదాంకు తరలించామని సతీష్ వివరించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు సతీష్ పేర్కొన్నారు.

## ఘనంగా కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, మే 22 ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని జీవన్ ఫంక్షన్ హాల్ దగ్గర నూతనంగా నిర్మించిన శ్రీకట్టమైసమ్మ అమ్మవారి దేవాలయంలో ఈరోజు శ్రీ కట్టమైసమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో దారం శంకర్‌సెట్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జీవన్ సెట్, బాల్ రెడ్డి, లక్ష్మన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దశంకరంపేటలో తిరంగా ర్యాలీ

**పెద్దశంకరంపేట, మే 22, ప్రభాతవార్త :** భారత ప్రభుత్వం ఇటీవల ఉగ్రవాదంపై నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేసిన త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా గురువారం ఉదయం 10 గంటలకు హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పాతబస్టాండ్ నుండి గాంధీచౌరస్తా వరకు ముప్పన్నెల జెండాలతో తిరంగా ర్యాలీ నిర్వహించారు.. ర్యాలీలో పాల్గొన్న నాయకులు భారతీయులుగా ముక్త కంఠంతో జేజేలు తెలుపడం మన అందరి బాధ్యతగా ఉండాలన్నారు. మతాలకు, రాజకీయ పార్టీలకతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ ర్యాలీలో ఆయా పార్టీల నాయకులు.. హిందూ సంఘాల ఐక్యవేదిక బాధ్యులు జంగం శ్రీనివాస్. కోణం విట్టల్ నారా గౌడ్ అలుగుల సత్యనారాయణ. సుభాష్ గౌడ్ రాజన్ గౌడ్. గంగారెడ్డి. శ్రావణ్ కుమార్. కృష్ణ .ఎర్ర శ్రీహరి కందుకూరి రవీందర్. సీతా రామారావు, జైహింద్ రెడ్డి, రవి వర్మ సతీష్ గౌడ్ .సర్వేశ్వర్. సంతోష్ కుమార్ కన్నయ్య గారి శివశంకర్ , మధు, , శ్రావణ్ ముదిరాజ్, బుగుడాల కృష్ణ, సర్వేశ్వర తదితరులు పాల్గొన్నారు.

తిరంగా ర్యాలీ దృశ్యం

భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ తదితరులు

భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపి కార్యాలయం అధికారులు

# దళిత వైతాళికులు..సంఘ సంస్కర్త భాగ్యరెడ్డివర్మ

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు మ్యాదరి భాగ్యరెడ్డివర్మ అని కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. 1906-1933 మధ్య హైదారాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికలపాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ అధికారి కవిత పాల్గొన్నారు.

**సీపీ కార్యాలయంలో..**

దళిత వైతాళికులు..సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను సీపీ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు గురువారం సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈసందర్భంగా సీపీ కార్యాలయ ఎవో యాదమ్మ మాట్లాడుతూ దళితుల హక్కులు, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డివర్మ అన్నారు. కార్యక్రమంలో రిజర్వు సీఐ విష్ణుప్రసాద్, ఎస్‌బి సీఐ శ్రీధర్‌గౌడ్ ఎస్ఐ రాజేష్, సూపరింటెండెంట్ ఫయాజుద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభచాటిన విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే తనయుడు సాయినాథ్

## విద్యతోనే విలువలు పెరుగుతాయి : చింత సాయినాథ్

**నడాశివపేట, మే 22, ప్రభాతవార్త:** విద్యతనే మనిషి విలువు పెరుగుతుందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ అన్నారు. గురువారం చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్ ఆధ్వర్యంలో డిగ్రీ, ఇంటర్ ప్రథమ, పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన 22 మంది పద్మశాలి విద్యార్థులను చింత సాయినాథ్ ఘనంగా సత్కరించారు. క్రమశిక్షణతో విద్యను అందుకుంటే భవిష్యత్తు బంగారు మయం కావడం తథ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సేవా సమాజం అధ్యక్షులు మేకల జనార్థన్, మాజీ అధ్యక్షులు అంబటి విశ్వనాథం, ఆవ్క చంద్రమౌళి, సిల్వర్ రవికుమార్, అడ్డగట్టు మనోహర్, కోట రవీందర్, కొంగరి ప్రభు, గోనే శంకర్, అంబయ్య, చింత జనార్థన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు బోధన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి

**-శిక్షణ శిబిరంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు**

మాట్లాడుతున్న డిఇవో వెంకటేశ్వర్లు

**జహీరాబాద్, మే 22, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకుని బోధన సామర్థ్యాలను పెంపొందించుకుని విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో కొనసాగుతున్న ఉపాధ్యాయులు శిక్షణ తరగతులను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. జహీరాబాద్ మండలంలోని మల్చెల్మా గ్రామంలోని శిథిలావస్థలోఉన్న పాఠశాలను డిఈఓ పరిశీలించారు. మొగుడంపల్లి మండలంలో కొత్తగా నిర్మాణం అవుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం భవనాన్ని పరిశీలించారు. డిఈఓ వెంట సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి వెంకటేశం, జిసిడిఓ సుప్రియ, జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల విద్యాధికారులు బసవరాజ్, జాఫర్, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## కడ్పల్‌లో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

**సిర్గాపూర్, మే 22, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కడ్పల్‌లో కొచ్చేరు బంగారు కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు శోభాయమానంగా నిర్వహించారు. గ్రామ శివారులో కొత్తగా ఆలయాన్ని నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టించారు. విగ్రహ ప్రతిష్టాపనలో గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

బంగారు కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న భక్తులు

మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న దివ్యాంగుల సంఘం నాయకులు

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగుల సంఘం నాయకులు

**నంగారెడ్డి బ్యూరో మే 22, ప్రభాతవార్త :** పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించి, దివ్యాంగుల వివాహాలకు లక్ష రూపాయల వివాహ కానుకను అమలు చేసినందుకు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, స్పెనల్‌కార్డు ఇంజురీస్ అసోసియేషన్ సంఘాల ఆధ్వర్యంలో గురువారం పలు దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు సచివాలయంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క)ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమము, ఉన్నతి కోసం మరిన్ని పథకాలు అమలు చేసేందుకు కృషి చేస్తామని, అర్హుల జాబితాలో దివ్యాంగుల పేర్లు ఉంటే వారి ఈ పేరున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తానని మంత్రి సీతక్క వారికి హామీ ఇచ్చారు.దివ్యాంగ సంఘాల నాయకులు స్పెనల్ కార్డు ఇంజురీస్ అసోసియేషన్, రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ షఫీ అహ్మద్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జాతీయ అధ్యక్షులు తుడుంరాజేందర్, రాష్ట్ర అధ్యక్షులు ధైనంపల్లి మల్లికార్జున్‌లతో పాటు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బిక్షపతియాదవ్, శబరిచావ్లా, ధనమ్మ, నర్సింగ్ రావు, ప్రవీణ్, సరిత సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

## వర్గల్‌లో హనుమాన్ జయంతి వేడుకలు

**వర్గల్, మే 22 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని బాలాంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించి తమల పాకులు, జిల్లేడు దండలతో అలంకరించి ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు ఎత్తివేస్తే పోరాటం తప్పదు

**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మానిక్**

**నంగారెడ్డి మున్సిపాలిటీ మే 22, ప్రభాతవార్త :**

సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్ కళాశాలలు ఎత్తివేస్తే పోరాటం తప్పదని, బెస్ట్ అవైలబుల్ విడుదల చేయాలని, ప్రభుత్వ అనాలోచిత విధానాలతో దళిత పేద విద్యార్థులకు తీవ్రని నష్టం జరుగుతుందని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డిలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అతిమేల మాణిక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 11 జిల్లాలో సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియట్ కళాశాలలను ఎత్తివేతకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు జిల్లా సహాయ కార్యదర్శులు మల్లేశం గణపతి దాస్ ప్రవీణ్ జిల్లా కమిటీ సభ్యులు మహేష్ శేఖర్ శరణప్ప ప్రవీణ్ జయరాం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అతిమేల మాణిక్

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**రెండు రోజుల్లో కొనుగోలు చేయకపోతే రోడ్లను దిగ్బంధిస్తాం... ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, మే 22 (ప్రభాతవార్త):** అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కెసిఆర్ పుణ్యమా అని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో వేల క్వింటాళ్ల వరి ధాన్యం దిగుబడి రాగా, ఆ పంటను కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఏ రోడ్డుపై చూసినా ధాన్యం పుష్కలంగా కనిపిస్తుందని, లారీలు, గన్నీ బ్యాగులు, కూలీల కొరత పేరిట ప్రభుత్వం రైతులను ఆవేదనకు గురిచేస్తుందని ఆరోపించారు. రైతులు ఆగ్రహానికి గురికాకముందే తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీల అమలు, చేసిన తప్పులు సరిదిద్దుకోవాల్సిన రేవంత్‌రెడ్డి ఆవేమీ పట్టించుకోకుండా కక్షపూరిత రాజకీయం చేస్తున్నారన్నారు. అన్నదాతల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సిఎం కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని, నేడు కాళేశ్వరం ప్రాజెక్టు నుండి కాలువలకు నీరందించలేని అసమర్థ నాయకులు ఉన్నారన్నారు. రెండు రోజుల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే గజ్వేల్ నియోజకవర్గంలో రాజీవ్ రహదారిపై ధర్నా చేసి దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిగుప్త, పట్టణ పార్టీ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మాజీ కౌన్సిలర్లు మర్కంటి వరలక్ష్మి కనకయ్య, వంటేరు గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గుంటుకు రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగరావు, భూపాల్‌రెడ్డి, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి

## ఘనంగా హనుమాన్ జయంతి

**నంగారెడ్డి బ్యూరో, మే 22, ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని సమద్ర తటాక తీరాన వెలసిన శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ వంశానుగత ధర్మకర్త మధుసూదనాచారి ఆధ్వర్యంలో ఉదయం నుంచి పూజలు జరిగాయి. స్వామివారికి ఆవుపాలతో అభిషేకం, అలంకరణ, స్వాములచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, హోమం నిర్వహించారు. తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్న సంతర్పణ చేశారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్**

**టేక్మాల్, మే 22 ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆపార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్ అన్నారు. గురువారం టేక్మాల్‌లో లబ్ధిదారునికి చెక్కును అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలు అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని, సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరం లాంటిదన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కృషితో టేక్మాల్ మండలానికి మంజూరైన రూ.5,30,500/ఐదు లక్షల 30 వేల ఐదు వందల రూపాయల విలువ గల 16 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. దరఖాస్తు చేసిన వెంటనే చెక్కులు మంజూరు చేస్తూ పేదలకు బాసటగా నిలుస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మజర్, టేక్మాల్ పట్టణ అధ్యక్షులు భక్తుల కిషోర్ సీనియర్ నాయకులు ఆకులపల్లి పాపయ్య ఆశిలి సాగర్,వెంకట్ గౌడ్,శ్రీకాంత్ తదితరులున్నారు.

## సెల్‌ఫోన్ రిపేరింగ్‌లో ఉచిత శిక్షణ

**-27వ తేదీవరకు దరఖాస్తులు చేసుకోవచ్చు**

**పుల్‌కల్, మే 22, ప్రభాతవార్త:** నెల రోజుల పాటు పురుషులకు సెల్‌ఫోన్ రిపేర్, సర్వీసింగ్‌లో జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్‌బిఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ వంగా రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27వ తేదివరకు సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన 18 నుంచి 45 సంవత్సరాల వయసులోపు పురుషులు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, 10వ తరగతి మెమో, బ్యాంక్ ఖాతా పుస్తకం జిరాక్సు పత్రాలను, 4 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో ధరఖాస్తులు చేసుకోవచ్చని, దరఖాస్తులు చేసుకున్న వారికి 28వ తేదీ నుంచి జూన్ 26వ తేదీ వరకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంతోపాటు ఉచిత భోజనం, వసతి సదుపాయాలు ఉంటాయన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉచిత సెల్‌ఫోన్ రిపేర్ టూల్ కిట్ అందిస్తామన్నారు. పూర్తి వివరాలకు 9490103390/94901298839లను సంప్రదించాలని రాజేంద్ర ప్రసాద్ సూచించారు.

## జనసంద్రంగా బోరంచ నల్లపోచమ్మ ఆలయం

**మనూర్, మే 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలో మంజీర నది ఒడ్డున కొలువున్న నల్లపోచమ్మ ఆలయ 4వ వారం ఆతర ఉత్సవాలకు ఉమ్మడి మెదక్ జిల్లా, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయం జనసంద్రంగా మారింది. జాతర ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకోవడంతో అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐ శంకరయ్య సిబ్బందితో కలిసి తగు ఏర్పాట్లు చేశారు. భక్తులు అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, నాగయ్య, ప్రవీణ్‌స్వామిలు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

## ఎస్ఐ వెంకట్‌రెడ్డికి సన్మానం

ఎస్ఐని సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**సిర్గాపూర్, మే 22, ప్రభాతవార్త:** ఎస్ఐ వెంకట్‌రెడ్డిని గురువారం భారతీయ జనతా పార్టీ నాయకులు పోలీసు ఠాణాలో మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శంకర్‌రావుపాటిల్, ఓబిసి మోర్చా రాష్ట్ర ఇసి సభ్యులు అరుణ్‌రాజ్ శేరికార్, జిల్లా సభ్యులు రాజ్‌కుమార్ సిగ్రే, ప్రధాన కార్యదర్శి సునీల్ శ్రీరెడ్డిపాటిల్, శ్రీనివాసులు, పటేల్‌శ్రీనివాసులు, లక్ష్మణ్, యువజన అధ్యక్షులు యాదగిరి, ఓబిసి మోర్చా అధ్యక్షులు సూర్యప్రకాష్, మాజీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, సుభాష్‌సాగర్, శ్రీకాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**రామాయంపేట, మే 22, ప్రభాతవార్త :** పట్టణంలోని రాజేంద్రనగర్ కాలనీలో గురువారం నాడు అర్వియం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాత రావు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోచమ్మల అశ్విని శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ ఎముకలు, స్త్రీల వైద్యం,పిల్లల వైద్యం కంటి వైద్యం,దంత వైద్యం,చాతి గుండె వైద్యం క్యాన్సర్ తదితర రోగులకు పరీక్షలు చేయడం జరిగిందన్నారు.ఈ శిబిరంలో డాక్టర్ల సలహా మేరకు 300 మంది రోగులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులను పంపిణి చేశారు 50మంది రోగులను గుర్తించి హాస్పిటలకు బస్సులో తీసుకుని వెళ్ళడం జరిగిందనీ తెలిపారు.ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేసినందుకు అభినందనలు తెలియపరచారు.ఈ కార్యక్రమంలో ఆర్వియం ఆసుపత్రి డాక్టర్లు.శ్రావ్య. లోహిత.అజయ్ కుమార్.శివాని మార్కెటింగ్ మేనేజర్ మంచినీళ్ళ లక్ష్మ మ్ నర్సులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాడి వెంకట్, చింతల స్వామి, వినయసాగర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, వెలుముల రమేష్, నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి : తహసీల్దార్

**పెద్దశంకరంపేట, మే 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణ శివారులోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో సబ్ మార్కెట్ యార్డ్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.. వీలైనంత తొందరగా రైతుల నుండి ధాన్యాన్ని సేకరించి రైస్‌మిల్లర్లకు పంపించాలన్నారు. వర్షాలు పడుతున్నందున తొందరగా రైతుల నుండి ధాన్యం కొనుగోలుచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ సిఇఓ రవీందర్.. రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

## గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

**జహీరాబాద్, మే 22, ప్రభాతవార్త:** పట్టణశివారులో ఇంద్రప్రస్తా చౌరస్తా రోడ్డు సమీపంలో ఆదర్శనగర్ కాలనీ నుంచి ముంబాయి వైపు వెళ్లే రోడ్డుకు 200 మీటర్ల దూర